ప్రక్కలవాళ్ళు ఏవేవో అంటూనే వున్నారు. ఏవీ ఆ అబ్బాయి చెవికి ఎక్కడం లేదు. సైకిల్ వైపే చూస్తున్నాడు. ఒక చక్రం ముందుకి వంగిపోయింది దాన్ని తీసెయ్యాల్సిందే.

ఇంతలో, 'ఏంగురో! ఇదా! యాక్సిడెంటా' అంటూ అందర్నీ తోసుకొని ముందుకొచ్చాడో తాగుబోతు. అటునివద్దనుంచి వచ్చే కంపుకి అంతా ప్రక్కకి తప్పుకుని దారి ఇచ్చారు. అందరూ అతనివైపు చూశారు. ఆ అబ్బాయి చూసి నిస్సహాయతతో కూడుకున్న ముఖం పెట్టాడు. ఆ వచ్చిన తాగుబోతు విషయం గమనించాడు. అంతా స్కూటరతన్ని తిడుతున్నారని గమనించాడు. స్కూటరతను తన స్కూటర్ని స్టార్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. అది స్టార్టు అవడం ఆగిపోవడం జరుగుతూంది. 'ఇతను వెళ్ళిపోతే తన గతేంకాను' అన్నట్టు చూస్తున్నాడా సైకిలబ్బాయి. 'నీదారిన నీవు వెళ్తే ఆ అబ్బాయి గతేంకావు' అన్నాడొకతను.

'అరె ఎవ్వార్కి ఏయ్. ... గాడి గుర్రాలు మట్టాయి పిడచూపోనీ. బాబు గారికి అడ్డంగా ఎందుకు రావాలేం' అంటూ ఆ తాగుబోతు ఆ స్కూటరతనికి సపోర్టుగా నిలిచాడు.

ఈ సపోర్టుకి స్కూటరతనికి కొంచెం ధైర్యం వచ్చింది ఆ తాగుబోతు అటుయిటూ తన్నేసి పడబోతే ప్రక్కకితప్పుకొని సమయం కొరకు చూస్తున్నాడు.

ఆ సైకిలబ్బాయి పోలీసులకి రిపోర్టు చేయబోతుంటే తన సంచిలోంచి బాండు ఎయిడ్ తీసి ఆ సైకిలబ్బాయి కాలికి అతికించి మిగతాది తన సంచిలో పెట్టుకొని స్కూటరు స్టార్టు చేశాడు. అది ఉన్నట్టుండి స్టార్టయింది. దానిమీద ఎక్కి వెళ్ళిపోయాడు. అందరూ అతనివైపు చూశారు. అంబసిరుల ... చిల్లర మట్టి వస్తుందనుకుంటున్న ఆ తాగుబోతు 'ఛా! ఎదవ బేరగాలు ఎళ్ళిపోయాడు' అని తిట్టుకుంటూ అటువైపు వెళ్ళిపోయాడు. అందరూ ఆ తాగుబోతు ... శయిందని గ్రహించి ... నవ్వారు సైకిలబ్బాయి కన్నీరు కార్చాడు.

మనసు ఆలోచనలో పడింది.

* * *

'అమ్మా నే వెళ్తానమ్మా'

'వద్దురా. నే చెప్పె వినుకోరా. నీకు సైకిల్ బాగా రాదుకాదు.'

'వచ్చేదు. మప్పారుగా. బాగా నడిగితే సైకిలిత్తాడు నే వెళ్తానమ్మి.'

'నే చెప్పింటే వినవేంరా.'

'ఒక్క నిమిషంలో నే వెళ్తాన్నే. అయ్యన్ని ఆ మ్మెసి నూకలట్టుకొత్తాగా' అంటూ దీనంగా అడుగుతున్నాడు ఆవిడ తన పద్నాలుగేళ్ళ కొడుకు ఆకలి బాధతో సైకిల్ సరిగ్గా త్రొక్కలేడని వద్దంటూంది. కాని ఆ కుర్రాడు ససేమిరా వెళ్తానంటున్నాడు.

'నీ కేటికిరా ఈ గోల మీ అయ్యొత్తాడుగా.'

'ఆ వత్తాడు పుట్టులు అంగట్లో తాగి పడుంటాడు. నీకెందుకు నే వెళ్తానే.'

'వద్దురా. మూడ్రోజుల్నుంచి గంజన్నా తాగినవ్ కావు కడుపుమాడు ఎలా కొట్టుకొంటున్నాడో అంది తల్లి.

# రాలిన కన్నీళ్ళు

డా॥ భూషణం



# డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**టి వి. ఆర్ - మార్టూరు.**

మా భార్య 2 నెలల క్రితం "ల్యూకేమియా" అనే వ్యాధివల్ల మరణించింది. అప్పటికి మా పాప వయస్సు 1 సంవత్సరం ఈ జబ్బు లక్షణాలేమిటి? ఇది అంటువ్యాధా? మా పాపకు వచ్చే అవకాశంవుందా?

22 సంవత్సరముల వయస్సులోనే ఈ రోగంతో మరణించటం, చాలా విచారపడవలసిన విషయం, 'ల్యూకేమియా'ఎందువలన వస్తుందనేది ఇంతవరకూ నిర్ధారణగా తెలలేదు. ఇది రక్తములోనే తెల్లకణములకు ఏర్పడే 'కేన్సర్'.

పైన వివరించిన దానిబట్టి ఇది అంటువ్యాధి అని చెప్పలేరు, తరచూ జ్వరం రావటం, ఆకలిలేమి, నెత్తురుగడ్డలు ఏర్పడటం, రక్తస్రావం మొదలయినవి ఈ రోగలక్షణాలు.

ఈ రోగం ఎందువలన వస్తుందో తెలియదు కాబట్టి—అనవసరంగా ఆందోళన పడవద్దు మీ పాపకు, ఇతరులకు వస్తుందని రూఢిగా చెప్పలేరు.

**బి ఆర్. ఆర్-కాకినాడ**

నేను 'అమీబి యాసిస్‌తో' 1 సంవత్సరం నుండి బాధపడుతున్నాను ఎన్ని ఇంగ్లీషు మందులు వాడినా తగ్గలేదు. పూర్తిగా 'క్యూర్' అవటానికి ఏమి చెయ్యాలి?

'అమీబియాసిస్' అనే రోగం కంటికి కనబడని సూక్ష్మజీవులు (ఎంటమీబా హిస్టొలిటికా) జీర్ణకోశంలో చేరటంవల్ల ఏర్పడుతుంది. కొన్నిరోజుల తర్వాత ఇవి 'లివరు'కు చేరే అవకాశం ఉన్నది.

క్రమ పద్ధతిలో వైద్యంచేస్తే తప్పక నయమయ్యే రోగాలలో ఇది ఒకటి. మందులు వాడి తర్వాత తిరిగి మల పరీక్ష చేయించుకొని, తగ్గక పోతే తిరిగి వైద్యం చేయించుకోవటం ఈ రోగ చికిత్సకు చాలా అవసరం. మందులను నిర్ణీత సమయంలోను, నిర్ణీతకాలంవరకూ వాడటం చాలా అవసరం.

**ఎస్. ఎస్.—కుప్పం**

నాకు 50 సం. లు. 1956లో తలనొప్పి ఆరంభమయినది. ప్రస్తుతము 4 సం ల నుండి ఎడమవైపు రొమ్ము నొప్పి ఆరంభమయినది. రొమ్ము అణచిపెట్టినట్టు నొప్పి, కండ్లు మంట, తలనొప్పి, నీరసముగా నుండుట, ఊపిరి వదలటం, తీసుకోనటం కొన్ని సమయములలో కష్టముగా వున్నది. రక్త పరీక్షలు మూత్ర పరీక్ష, ఇ. సి. జి. పరీక్షలలో దోషములు లేవని వైద్యులు తెలిపిరి.

మీకు కడుపులో పుండు ఉన్నదా లేదా అని, తీర్మానించటం ఛాతీ ఎక్స్—రే తీయించటం, ముఖ్యంగా చేయాలి. వీటి ఫలితాలను వైద్యులకు చూపి రోగ నిర్ణయం జరిగిన తర్వాత తగిన చికిత్స చేయించుకోవలసి ఉంటుంది.

**పి. ఎల్. ఆర్లగడ్డ**

ప్రతిసారి మూత్ర విసర్జన యందు నాకు భరించరాని మంట, చురుకు, పోటు కలుగుతున్నది. మా వారికి ఎటువంటి దురలవాట్లు లేవు 4 సం లుగా ఈ బాధను అనుభవిస్తూ చేయించు కొనిన వైద్యమంతా వృధా అయినది

మీ వారికి ఎటువంటి దురలవాట్లు లేవని మీరే నిర్ధారణ చేసుకొని, చివరికి అందువల్ల మూత్ర విసర్జన సమయంలో మంట లేదనుకోవటం తప్పని నా అభిప్రాయం.

మీ వారి రక్తం, మీ రక్తం కూడా పరీక్ష చేయించుకొని దాని ఫలితాలను బట్టి వైద్యం చేయించుకోవలసి వుంటుంది ఆడ వారిలో "తెలుపు" అవుతూ వుంటే దానిని వైద్యులు పరీక్ష (స్పైక్ స్కోప్‌తో) చేసి రోగ నిర్ధారణ చేయగలరు.

---

'నాకేటి సిన్నోడికి పాలుకూడ నేవు.' అంటూ ఆరునెల్ల తమ్ముడివైపు చూశాడు. చింకిరి బట్టతో చినిగిన చాపమీద బోర్లా పడి ఏడుస్తున్నాడు ఆర్నెల్ల తమ్ముడు. కళ్ళల్లో నీళ్ళతో వాడిదగ్గరకెళ్ళి.'

'ఏడవమాకు. నే నెల్లి డబ్బులట్టు కొత్తాగా' అని బుజ్జగించి మరలా అమ్మ దగ్గరకి వచ్చాడు.

'నీరసించిపోనావ్. నువ్వేటికిరా పోతానంటావ్. నీ కేమన్నా అయితే ఎలారా' అంది తల్లి మరలా.

'నాకేటి అవుతాది నువ్వు కంగారు పడమాకు'అని ఎలాగో సర్దిచెప్పి భాషా షాపువైపు పరుగెత్తాడు. భాషా ఆ కుర్రాడ్ని చూసి,

'నీకి ఎక్కడ తొక్కాది బే సైకిల్'అన్నాడు.

'బాసా బాసా నాకు చాతవను'

'మూస్తే హేలెడ్ లేవ్ సిటీకి సైకిల్ తొక్కానంటావ్ సైకిల్ లేదు పోబే.'

'బాసా నీకు దన్నం పెట్టాను. మూన్నాళ్ళ నుంచి తిండిలేదు. సొరకాయలు అమ్ముకుంటే గాని సైస లావు అయ్య తాగినట్టున్నాడు ఇంటికి రాలా. సిన్నోడికి పాలుకూడ నేవు' అంటూ ఏడ్వసాగాడు.

'అరే జావ్ అబ్బా తాగివుండాడ్. బేటా సైకిల్ తొక్కాడ్' అన్నాడు భాషా.

## రాలిన కన్నీళ్ళు

'బాసా బాసా'

అంటూ ప్రాధేయపడుతున్న ఆ కుర్రాడ్ని చూస్తుంటే ఓ ఐడియా తట్టింది,

'అచ్ఛాబే! రెండు సొరకాయల్ కమిషన్ ఇచ్చి సైకిల్ హెత్కాపో'' అన్నాడు.

'అలాగే బాసా' అంటూ సంతోషంగా ఇంటివైపు పరుగెత్తాడు. ఇంట్లో అంతకు ముందు కోసివుంచిన సొరకాయలు పట్టుకొని బయలుదేరాడు.

'రే సిన్నోడా వుండేది అవే'అవి కాస్తా పాడు చేశావంటే పదిరోజులు పస్తే' అంటూ అరిచింది తల్లి.

'నీ కేటికి నేనెల్లి నూకలట్టుకొత్తాగా' అంటూ పరుగెత్తాడు ఆ పరుగులో త్వరగా నూకలు తేవాలని, తమ్ముడికి పాలు తేవాలనే ఆత్రుత కన్పించి, కట్టుకొన్నోడికి ఆ తాపత్రయం లేనందుకు నిట్టూర్చిందావిడ బాషాకి రెండు సొరకాయలిచ్చి మిగతావి సైకిల్ మీద కట్టుకుని సిటీకి బయలు దేరాడు.

* * *

అని అమ్మేసి నూకలు తీసుకొని వచ్చే టప్పుడు ఇలా అయింది. బాషాకి ఏవనిచెప్పాలి. అమ్మకి ఏవని చెప్పాలి. మనస్సు బావురు మంటూంది. కన్నీళ్ళు కారిపోతున్నాయి.

'పొన్లె బ్రతికి బయటపడ్డావు ఈ సైకిల్‌పోతే ఇంకోటి' అన్నారు ఎవరో.

'లేదండీ నా బతుక్కంటే ఈ సైకిల్ ఇలువే ఎక్కువ, నా ప్రాణం పోయినా బావుణ్ను' అని బోరున ఏడ్చాడు.

దెబ్బలేవీ బలంగా తగలనందుకు సంతోష పడకుండా ఒక డొక్కు సైకిల్ దెబ్బతిన్న దానికి ఆ కుర్రాడు ఎందుకు ఏడుస్తున్నాడా అన్పించింది నాకు.

కన్నీళ్ళు నింపుకొని ఆ విరిగిన సైకిల్ భుజంమీద వేసుకొని అంతా తేరపార చూశాడు. ఆ త్రాగుబోతు ఆ చుట్టు ప్రక్కలున్నాడా అన్నట్టు రోడ్డువైపు చూశాడు. అతనే తన తండ్రి అని అక్కడ గుమిగూడిన వారికేం తెలుసు. ఇంకొకసారి రోడ్డు చివరికంటా చూసి మెల్లగా బయలు దేరాడు.

ఆ కుర్రాడి కన్నీటి వెనక ఎంతబాధ వుందో అన్పించింది నాకు.

ఈ స్వతంత్ర భారతదేశంలో ఒక డొక్కు సైకిల్ విలువెక్కువా? లేక బక్కచిక్కిన ఆ బాలుని బ్రతుకెక్కువా అన్పించింది.